
RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 189 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 4-2-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 189 | ఎడిటర్ : కంచెర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 4-2-2026 | పేజీలు : 8 | రూ: 2/-

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై
# సీఎం చంద్రబాబు స్పందన

- భారత్, అమెరికా మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం
- ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
- 18 శాతానికి సుంకాల తగ్గింపు గొప్ప నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- ఒప్పందంతో దేశ ఎగుమతులకు భారీ ఊతం లభిస్తుందని వ్యాఖ్య
- ఏపీలోని యువత, రైతులకు మేలు జరుగుతుందని ఆశాభావం



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

భారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక వాణిజ్య ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ఒక

తరువాయి 2లో..

## విమర్శలు ఎదురైనా..
# మా సహనమే గెలిపించింది : ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ (ప్రవీ చ్ఞుతీవఅనతీఞ వీశీసఱ) అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం (ఖూ ుతీఞుసవ -ూస్త్రతీవవఎవత్) అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా

తరువాయి 2లో..

# కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

## మంత్రి పయ్యావుల



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ

తరువాయి 2లో..

## ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష
# విజయవంతం...

**భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు**

**ఎస్ఎఫ్‌డీఆర్ టెక్నాలజీని విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీవో**

**ఒడిశాలోని చాందీపూర్ తీరంలో జరిగిన ప్రయోగం**

**సుదూర గగనతల క్షిపణుల అభివృద్ధికి మార్గం సుగమం**

**ఈ టెక్నాలజీతో భారత్కు పెరగనున్న వ్యూహాత్మక బలం**

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) మరో కీలక విజయాన్ని అందుకుంది. సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్జెట్ (ఎస్ఎఫ్డీఆర్) టెక్నాలజీని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి విజయవంతంగా ప్రదర్శించింది. ఈ పరీక్షతో సుదూర గగనతల క్షిపణుల (ఎయిర్-టు-ఎయిర్ మిసైల్స్)

తరువాయి 2లో..






**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

తమ నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయడంపై భారత్ ఎటువంటి అధికారిక సమాచారం ఇవ్వలేదని రష్యా స్పష్టం చేసింది. అమెరికాతో చమురు కొనుగోలు ఒప్పందం చేసుకున్నట్లు గానీ.. రష్యా నుంచి దిగుమతులు ఆపేస్తామని గానీ భారత్ చెప్పలేదని వెల్లడించింది. అమెరికాతో ట్రేడ్ డీల్లో భాగంగా రష్యా నుంచి చమురు దిగుమతులు నిలిపివేసి, వెనెజువెలా చమురును కొనుగోలు చేయడానికి భారత్ ముందుకొచ్చినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి స్పందిస్తూ..ఈ వ్యాఖ్యలు చేశారు. సుదీర్ఘకాలంగా భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటోందని డిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం ముఖ్యమైన విషయమని అన్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను జాగ్రత్తగా విశ్లేషిస్తున్నామన్నారు. భారత్తో ద్వైపాక్షిక సంబంధాలకు, వాణిజ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం చేసుకునేందుకు కృషి చేస్తామన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించుకోవాలని భారత్పై అమెరికా ఒత్తిడి తీసుకువస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రేడ్ డీల్లో భాగంగా భారత్కు వెనెజువెలా చమురు విక్రయించడానికి సిద్ధమవుతోన్నట్లు

తరువాయి 2లో..

## ప్రతిదానికీ నేనే స్పందిస్తుంటే
# మీరెందుకు ఉన్నట్టు?

**జనసేన నేతలపై పవన్ కల్యాణ్ అసంతృప్తి!**

**అన్నింటికీ నేనే మాట్లాడాలా అంటూ నేతలపై పవన్ ఆగ్రహం**

**తిరుపతి లడ్డూ కల్తీపై వైసీపీ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆదేశం**

**మంగళగిరి, సిటిజన్ టైమ్స్**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తమ పార్టీ నాయకుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అంశంపైనా తానే స్పందించాల్సి వస్తుంటే ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా మీరెందుకు ఉన్నట్టని మందలించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్లో జరిగిన జనసేన

తరువాయి 2లో..



## తెలంగాణ జాతిపితవు
# నువ్వెలా అవుతావు?

**కేసీఆర్పై రేవంత్‌రెడ్డి నిప్పులు -ఫోన్ ట్యాపింగ్ విచారణపై సీఎం వ్యాఖ్యలు**


**తప్పు చేస్తే విచారణ తప్పదని స్పష్టీకరణ**

**మధ్యయుగ రాజుల ధోరణి వద్దని హితవు -కేసీఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎద్దేవా**

**హైదరాబాద్, సిటిజన్ టైమ్స్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం హైదరాబాద్లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆయన కేసీఆర్ను 'తెలంగాణ జాతిపిత' అని పిలుచుకోవడంపై ఘాటుగా స్పందించారు. "దేశం

తరువాయి 2లో..




## 4 నెలలుగా నిలిచిన ఒప్పందం.. అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..
### రాహుల్ గాంధీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని అమ్మేశారని విమర్శించారు. "దాదాపు నాలుగు నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య

తరువాయి 2లో..

## లోక్సభలో తీవ్ర ఉద్రిక్తత...
# 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

**బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్**

**చైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం**

**చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ**

**మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం**

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు

తరువాయి 2లో..






9849206851
9703852205

Home made

Cookies
Cup cakes
Chocolates

## ఎడిటోరియల్

# ‘సేన’కు సుస్తీ.. ఎందుకిలా..?

జనసేన పార్టీకి సుస్తీ చేసిందా? నాయకులు స్పందించడం లేదా? అధినేత ముందుకు వస్తే తప్ప.. నాయకులు రియాక్ట్ కావడం లేదా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. గత కొన్నాళ్లుగా కూడా ఈ వ్యవహారం చర్చకు వస్తోంది. జనసేనలో తీవ్ర అసంతృప్తి రాజ్యమేలుతోందని.. నాయకులు ఎవరికి వారు గా వ్యవహరిస్తున్నారని కూడా వాదన వినిపిస్తోంది. ముఖ్యంగా పార్టీ కీలక నాయకుడు బొలిశెట్టి సత్యనారా యణ కూడా ఇటీవల పార్టీ పరిస్థితిపై స్పందించారు. నాయకుల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందన్నారు. అదేసమయంలో పార్టీని ముందుకు తీసుకువెళ్లే క్రమంలోనూ నాయకులు సహకరించడం లేదన్నారు. దీనికి ప్రధాన కారణం నామినేటెడ్ పదవుల్లోనూ ప్రభుత్వంలోనూ తమకు ఆశించిన విధంగా ప్రాధాన్యం దక్కడం లేదన్నది బొలిశెట్టి చెప్పిన మాట. ఈ దిశగా కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అయితే.. ఇది ఇప్పట్లో సాధ్యమయ్యేనా? అనేది ప్రశ్న. ఇక, తాజాగా పవన్ కల్యాణ్ సైతం నాయకులు, మంత్రులపైనా ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తు తం జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని వ్యాఖ్యానించారు. అన్నీ తానే చూసుకోవాలంటే.. సాధ్యమేనా అని కూడా నిలదీశారు. అయితే.. వాస్తవానికి ఆది నుంచి కూడా జనసేన నాయకు లు పవన్ చెప్పినప్పుడే స్పందిస్తున్నారు. ఎందుకంటే.. గతంలో పార్టీ చెప్పకుండా స్పందించిన సమ యంలో వివాదాలు కొని తెచ్చుకున్నట్టు అయింది. ఈ క్రమంలోనే పవన్ ఆదేశాల మేరకు.. పార్టీ ఇచ్చిన ప్రకటన మేరకు మాత్రమే నాయకులు రియాక్ట్ అవు తున్నారు. ఈ పరిణామాలకు తోడు క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల మధ్య కలివిడి కూడా అంతంత మాత్రం గానే ఉంది. దీంతో క్షేత్రస్థాయి పరిస్థితిలోనే నాయకుల మధ్య స్థిరమైన పాలిటిక్స్ నడవడం లేదు. ఈ వ్యవహారాన్ని ముందుగా చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మాత్రమే జనసేనలో నాయకులు యాక్టివ్ అవుతారని పరిశీలకులు చెబుతున్నారు.

## తెలంగాణ జాతిపితవు నువ్వేలా అవుతావు?

కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీని జాతిపిత అంటాం. పదవుల కోసం ఆస్తులు కూడబెట్టుకున్న మీరు తెలంగాణ జాతిపిత ఎలా అవుతారు?” అని రేవంత్ ప్రశ్నించారు. పోలీసు నోటీసులు ఇస్తే అది తెలంగాణ సమాజానికే అవమానం అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారిని తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. “మేము మీ ఇంటి తలుపులు బద్దలు కొట్టలేదు కదా? గౌరవంగా నోటీసులు ఇచ్చి విచారణకు రమ్మన్నాం. మధ్యయుగ చక్రవర్తుల్లా తాము అనుభవించే కష్టాన్ని రాజ్యం కష్టంగా చిత్రీకరించే ప్రయత్నం చేయకండి.. ఆ రాజుల కాలం ఎప్పుడో పోయింది” అని ఎద్దేవా చేశారు. వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్న వారు ఉద్యమకారులు అని పిలుచుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో ‘వన్ నేషన్, వన్ పార్టీ’ దిశగా ప్రధాని మోదీ అడుగులు వేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కమ్యూనిస్టు నేతలకు ఆయన పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డికి రావి నారాయణరెడ్డి అవార్డు అందజేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై

# సీఎం చంద్రబాబు స్పందన

చారిత్రక మైలురాయి అని అభివర్ణిస్తూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా సుంకాలను 18 శాతానికి తగ్గించడం ఒక దూరదృష్టితో కూడిన చర్య అని చంద్రబాబు కొనియాడారు. ఈ నిర్ణయం ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటోందని చంద్రబాబు ప్రశంసించారు. ఈ ఒప్పందం వల్ల దేశ ఎగుమతి సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని, తద్వారా యువతకు, రైతులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని యువత, రైతులకు కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విమర్శలు ఎదురైనా..

# మా సహనమే గెలిపించింది : ప్రధాని మోదీ

సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

## కల్తీ లడ్డూ వ్యవహారంలో

# నివ్వెరపోయే నిజాలు

జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. “సీఎఫ్టీఆర్ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలి?కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్టీఆర్ఐకి అప్పటి ఈవో పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదు” అని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. హిందూధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైకాపా చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు.


## ప్రతిదానికీ నేనే స్పందిస్తుంటే

# మీరెందుకు ఉన్నట్టు?

కార్యవర్గ సమావేశంలో ఆయన పార్టీ నాయకులకు కీలక దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎందుకు బలంగా తిప్పికొట్టడం లేదని పవన్ ప్రశ్నించారు. ఈ కల్తీ వెనుక వైసీపీ నేతలు, కొందరు అధికారుల పాత్ర ఉందని ఆధారాలతో సహా నిరూపించాలని సూచించారు. వైసీపీ నేతలు చేసే ప్రేరేపిత వ్యాఖ్యలకు, బెదిరింపులకు లొంగవద్దని హెచ్చరించారు. “వైసీపీ నేతలు వేసే ఉచ్చులో పడొద్దు. మీపై, మీ కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. మహిళల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి” అని పవన్ హితవు పలికారు. విమర్శలకు సిద్ధాంతపరంగా, విషయ పరిజ్ఞానంతోనే సమాధానం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, అధికార కూటమిపై సోషల్ మీడియాలో అనవసర వ్యాఖ్యలు చేయకుండా, కూటమి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని పవన్ పిలుపునిచ్చారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి



**కృష్ణాజిల్లా ( సిటిజన్ టైమ్స్ ): ఫిబ్రవరి:03**

గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం లో ఉన్నటువంటి గ్రామపంచాయతీలు బొమ్ములూరు, వీరవల్లి గ్రామ కార్యదర్శులు ఎస్.కె మీరా, పి హరికృష్ణ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అందించమని వివరించి చెప్పారు. డ్రైనేజీ, వీధిదీపాలు, సిసి రోడ్లు, నీటి సమస్య తదితర సమస్యలకు స్పందించి సర్పంచు మరియు ససివాలయంల సిబ్బంది ప్రభుత్వం సమయం అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. కానీ సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల ఎక్కువ పని చేసిన గాని పూర్తి అవడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలోచించి సచివాలయంలో ఎంతమంది స్టాపు ఉండాలో అంతమందిని నియమిస్తే బాగుంటుందని వాళ్ల యొక్క అభిప్రాయం వ్యక్తపరిచారు. పింఛన్ల వివరాలు కూడా తెలపడం జరిగింది. అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి అందజేస్తున్నమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని కూడా సూచించారు.

## మొదటి పేజీ తరువాయి

## చమురు కొనుగోళ్లు.. భారత్ మాకేమీ చెప్పలేదు

ట్రంప్ ఇటీవల ప్రకటించారు. యూఎస్ నియంత్రణలో ఉన్న వెనెజువెలా చమురును విక్రయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారత్ సైతం ఇందుకు అంగీకరించిందన్నారు. అయితే ఈ విషయంపై మన ప్రభుత్వం ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## ఎస్ఎఫ్డీఆర్ పరీక్ష విజయవంతం...

తయారీలో భారత్ స్వయంసమృద్ధి దిశగా మరో ముందడుగు వేసినట్లయింది. మంగళవారం ఉదయం 10:45 గంటల సమయంలో ఈ పరీక్షను నిర్వహించారు. ముందుగా గ్రౌండ్ బూస్టర్ సాయంతో క్షిపణి వ్యవస్థను నిర్దేశిత వేగానికి చేర్చారు. ఆ తర్వాత, నాజిల్-లెస్ బూస్టర్, రామ్జెట్ మోటార్ వంటి అన్ని ఉప వ్యవస్థలు ప్రణాళిక ప్రకారం అత్యంత కచ్చితత్వంతో పనిచేశాయి. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐటీఆర్లో ఏర్పాటు చేసిన ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా నమోదు చేసి, ధృవీకరించారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ విజయవంతం కావడంతో భారత్కు గగనతలంలో గణనీయమైన వ్యూహాత్మక ప్రయోజనం లభించనుంది. శత్రు విమానాలను చాలా దూరం నుంచే ఛేదించే సామర్థ్యం భారత వాయుసేనకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఈ పరిజ్ఞానం కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ చేరింది. డీఆర్డీవోకు చెందిన డీఆర్డీఎల్, హెచ్ఈఎంఆర్ఎల్, ఆర్సీఐ వంటి ప్రయోగశాలలు సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహించాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ డీఆర్డీవో శాస్త్రవేత్తలను, సంబంధిత పరిశ్రమలను అభినందించారు. ఇది భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## 4 నెలలుగా నిలిచిన ఒప్పందం.. అకస్మాత్తుగా ఎలా ఖరారైందో..

ఒప్పందం సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఎందుకు ఖరారైందో మనం అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రధానిపై (ఛీఘతీవఅఅతీఖ వీశీఐఅ) తీవ్ర ఒత్తిడి ఉంది. అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణం. వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని రాజీ పడ్డారు. రైతుల కష్టాన్ని, మొత్తం దేశాన్నే అమ్మేశారు” అని రాహుల్ విమర్శలు చేశారు.

**విమర్శలు ఎదురైనా.. మా సహనమే గెలిపించింది : ప్రధాని మోదీ**

అంతకుముందు భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ ఆరోపించారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదన్నారు. ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథను ఉటంకిస్తూ తాను ప్రస్తావించిన అంశాలతో కూడిన కథనం ప్రతిని రాహుల్ ధ్రువీకరించారు. స్పీకర్ ఆదేశాలను గుర్తుచేస్తూ.. ఆ కథనం కాపీని అథెంటికేట్ చేసినట్లు చెప్పారు. ఎంపీలు ఏదైనా డాక్యుమెంట్ను ధ్రువీకరించాలంటే.. తమకు తెలిసినంత వరకు అందులోని విషయాలు సరైనవేనని పేర్కొంటూ సంతకం చేసిన కాపీని సమర్పించాల్సి ఉంటుంది.

## లోక్సభలో తీవ్ర ఉద్రిక్తత... 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ చైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. “ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం” అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. “మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు” అని మండిపడ్డారు. తూర్పు లడఖ్లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

# హిట్ అండ్ రన్ బాధితులకు రూ.2.50 లక్షల పరిహారం

**విశాఖపట్నం, సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03 :**
విశాఖపట్నం నగరంలో రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ సిటీ పోలీస్ శాఖ కీలక చర్యలు చేపడుతోంది. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు తక్షణమే పరిహారం అందజేయడంలో పోలీసులు విజయవంతమవుతున్నారు.

ఈ క్రమంలో ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో మరణించిన ఒకరికి, గాయపడిన మరో వ్యక్తికి కలిపి మొత్తం రూ.2,50,000/- పరిహారాన్ని బాధితుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేశారు. వివరాల్లోకి వెళితే, విశాఖపట్నం సిటీ ఆదర్శనగర్, ఓల్డ్ డైరీ ఫారం, ఇందిరానగర్ నివాసి కొల్లి వెంకటరమణ హిట్ అండ్ రన్ ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుమారుడు కొల్లి అనిల్ కుమార్ కు రూ.2,00,000/- పరిహారం అందజేశారు. అలాగే అదే పోలీస్ స్టేషన్ పరిధిలో హిట్ అండ్ రన్ కేసులో గాయపడిన జోడుగుళ్లపాలెం, విశాఖపట్నం నివాసి దౌలపల్లి పవన్ (ఎస్/ఓ దాసు) కు రూ.50,000/- పరిహారం మంజూరు చేశారు.

ఇదిలా ఉండగా, ఇప్పటివరకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో 113 మంది బాధితులకు






మొత్తం రూ.94 లక్షలు పరిహారంగా అందజేయడం విశేషం. హిట్ అండ్ రన్ ప్రమాదాలకు గురైన బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు పరిహారం కోసం విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయం, గ్రౌండ్ ఫ్లోర్లోని రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రాన్ని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 79950 95793 ను సంప్రదించాలని నగర పోలీస్ శాఖ సూచించింది.

## పద్మనాభం మండలంలో సిరమ్మ సమక్షంలో వైఎస్సార్సీపీ గ్రామ కమిటీల నియామకం



**పద్మనాభం, సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పద్మనాభం మండల వైఎస్సార్సీపీ కార్యాలయంలో గ్రామస్థాయి కమిటీల నియామకం మరియు డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) హాజరై కమిటీల ఏర్పాటు, డేటా నమోదు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ గ్రామ కమిటీలు పార్టీ బలోపేతానికి కీలకమని, ప్రతి కార్యకర్త వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పార్టీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఎంపీపీ కంటుభుక్త రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, 'చిన్న శ్రీను సోల్జర్స్' సభ్యులు పాల్గొన్నారు.

## ఎంవిపి రైతు బజార్ను తనిఖీ చేసిన మార్కెటింగ్ శాఖ అధికారులు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఫిబ్రవరి 3**
నగరంలోని ఎంవిపి కాలని రైతు బజార్ను మార్కెటింగ్ శాఖాధి కారులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్ట్ ర్ శ్రీనువాస కిరణ్, వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి కిశోర్ పాల్గొని రైతుబజార్లో ఉల్లిపాయ లు, టమాట, అమ్మే డ్వాక్రా స్టాల్స్ ను పరిశీలించారు. రైతు బజార్కు వచ్చే వినియోగ దారులకు ఉల్లిపాయలు, టమాటాలు, బంగాళాదుంపలు తదితర కూర గాయలు నాణ్యమైనవి విక్రయించాలన్నారు. రైతుబజార్ పరిసరాలను పరిశుభ్రముగా ఉంచి వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. డిజి రైతుబజార్ ద్వారా ఆన్ లైన్ లో విక్ర యించే కూరగాయలు మంచి నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో రైతుబజార్ ఎస్టేట్ అధికారి వరహాలు, సహాయకుడు కనక రాజు, సిబ్బంది దేముడు, రైస్ కౌంటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## రంగా పేరుతో చిల్లర రాజకీయాలు



**విశాఖపట్నం, సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03 :**
వంగవీటి రంగా వంటి మహానాయకుడితో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని, ఇది వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రెస్ ప్రకటన విడుదల చేశారు. పేదల కోసం ప్రాణాలు అర్పించిన వంగవీటి రంగా స్థాయికి అంబటిని తీసుకురావడం వైసీపీ నాయకుల రాజకీయ పతనాన్ని స్పష్టంగా చూపిస్తోందని విమర్శించారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని రంగా వంటి మహానేతతో పోల్చడం అత్యంత అవమానకరమని పేర్కొన్నారు. రంగా పేరు పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తిని ఆయనతో సరిపోల్చడం ద్వారా ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాపులపై దాడులు అంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కావాలనే ప్రయత్నం చేస్తోందని ప్రణవ్ గోపాల్ విమర్శించారు. వంగవీటి రంగా, ముద్రగడ వంటి పేర్లను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం తగదని స్పష్టం చేశారు. హింస, దాడులు వైసీపీ పాలనకు గుర్తులుగా మారాయని ఆరోపిస్తూ, తిరుపతి లడ్డూ వ్యవహారంలో నిజాలు బయటకు రావడంతో వాటిని ఎదుర్కోలేక కులాల ప్రస్తావనను తెరపైకి తీసుకువస్తోందని అన్నారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు భయం, అసహనంతో చేసిన ఆరోపణలేనని పేర్కొన్న ఆయన, వైసీపీ తన రాజకీయ పంథాను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## త్రాగునీటి బావిలు మరమ్మత్తులకు క్రాస్ ప్రోగ్రాం

### ప్రత్యేక వాహనాన్ని ప్రారంభించిన భీమిలి -ఎం.పి. పి వాసు రాజు



**భీమిలి సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03 :**
రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని భీమిలి మండలంలో మరమ్మతులకు గురైన త్రాగునీటి పథకాలు బోరుబావులను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక వాహనంతో సాంకేతిక నిపుణులు పర్యటించి మరమ్మతులు చేపడతారని మండల అభివృద్ధి అధికారి కె. రమేష్ నాయుడు తెలిపారు. మంగళవారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద క్రాస్ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఇది 45 రోజులపాటు మండలంలో గల ఎక్కడైనా బోరు బాబులు త్రాగునీటి పథకాలకు సంబంధించిన కొళాయిలు నీటి సరఫరా లో అంత రాయం ఏర్పడినట్లయితే సాంకేతిక బృందం అక్కడికి చేరుకొని మరమ్మత్తులు చేసి త్రాగునీటికి ఆటంకం లేకుండా చేస్తుందని తెల్పారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని గ్రామీణ రక్షిత త్రాగునీటి పథకం ఇంజనీరింగ్ అధికారులకు కానీ మండల పరిషత్ కార్యాలయానికి కానీ లేదా పి ఆర్ వన్ యాప్ ద్వారా కానీ జల్ జీవన్ మిషన్ యాప్ ద్వారా సమాచారం తెలియజేసినట్లయితే త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో కె. వి. నరసింహ రావు తెల్పారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ జేఈ దుర్గా భవాని వివరిస్తూ మండలంలో 623 త్రాగునీటి బోరుబావులు కలిగి ఉన్నట్లు తెల్పారు. ఈరోజు అమానం పంచాయతీ పరిధి గ్రామాలలో జీరు పెట్ట, నర్సియ్య పేట, నకెల్లు పేట గ్రామాల్లో బోరు బావులు మరమ్మతులు చేపట్టినట్లు ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ తెలిపారు. క్రాస్ ప్రోగ్రాం వాహనాన్ని మండల అధ్యక్షులు దంతూ లూరు వాసు రాజు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో , ఎంపీడీవో కె. వి. నరసింహ రావు,జే ఈ దుర్గా భవాని , బోర మెకానిక్ పద్మ నాభం, మూర్తి, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమ్మెకు మద్దతు ప్రకటించిన స్వచ్ఛభారత్ కార్మికులు

### గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

### - పడాల రమణ. ఏఐటీయూసీ స్టేట్ సెక్రెటరీ



**విశాఖపట్నం, సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03 :**
ఈనెల 12 నా దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె కు పంచాయతీ కార్మికులు మద్దతు ప్రకటించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మిక చట్టాల మార్పుకు వ్యతిరేకంగా ఇటీవల ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మికుల ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతున్న సమ్మెలో విశాఖ జిల్లా గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొంటున్నారని, మంగళవారం డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ శ్రీనివాస్ కి సమ్మె నోటీసు అందజేశారు కార్మికులు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పడాల రమణ మాట్లాడుతూ,ఇప్పటికే సకల సమస్యలతో సతమతమవుతున్న ఉద్యోగ కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకురావడం కార్మిక వర్గాన్ని మరోసారి కట్టు బానిసలుగా చేయడమేనని కొనియాడారు. స్వతంత్ర రాకముందే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నటువంటి చట్టాలను అమలు చేయడం చేతకాని మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కాంట్రాక్టు కొమ్ముకాస్తూ, కార్మికు హక్కులను కాల రాస్తుందని, అన్నారు. అదేవిధంగా వివిధ గ్రామపంచాయతీలో పారిశుధ్యం ఎలక్ట్రికల్ వాటర్ సరఫరా డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని జీవోలు ఉన్నప్పుడు కూడా అవి అమలు చేయకుండా కార్మికులనీ శ్రమదోపిడి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ స్కీములు వర్తింపు చేయాలన్నారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు వెంటనే మంజూరు చేసే విధంగా ప్రణాళికలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కే సత్యనారాయణ అప్పలసూరి ఈశ్వరరావు , పైల అప్పారావు, పారుపల్లి రాము, రిల్లి అప్పారావు, అచ్చిబాబు ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర మహిళా కమిటీ కో కన్వీనర్గా అనుపమ యాదవ్..



**విశాఖపట్నం, సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03 :**
భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) రాష్ట్ర మహిళా కమిటీ కో కన్వీనర్గా విశాఖపట్నం జిల్లాకు చెందిన శ్రీమతి అనుపమ యాదవ్ను నియమించారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, మహిళా సమస్యలపై ఆమెకున్న అవగాహనను గుర్తించిన బిసివై పార్టీ నాయకులు బోడె రామచంద్రయాదవ్ బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల అనుపమ యాదవ్ హర్షించారు. రాష్ట్ర మహిళా కమిటీ కో కన్వీనర్గా తనకు అవకాశం కల్పించినందుకు పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. కన్వీనర్ సహాయ సహకారాలు అందిస్తూ, రాష్ట్రంలో మహిళా శక్తిని పార్టీకి అనుసంధానం చేయడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

## 13వ వార్డు భగత్ సింగ్ నగర్లో తాగునీటి సమస్యకు పరిష్కారం

### - కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు చేతుల మీదుగా శంకుస్థాపన



**ఆరిలోవ, సిటిజెన్ టైమ్స్ ఫిబ్రవరి 03 :**
భగత్ సింగ్ నగర్కు తాగునీటి ఊరట జీవీఎంసీ 13వ వార్డు పరిధిలోని భగత్ సింగ్ నగర్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. నూతన బోర్వెల్ నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భగత్ సింగ్ నగర్లో కొంతకాలంగా తాగునీటి కొరతతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో నూతన బోర్వెల్ ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి కొరత ఉన్న ప్రాంతాలన్నింటిలోనూ తాగునీటి సమస్యను క్రమంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలపై స్పందన, అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణతో కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ 13వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండపల్లి సతీష్, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను, కూటమి నాయకులు జగన్ నాగేశ్వరరావు, స్థానిక సంఘం అధ్యక్షులు

# ఆదివాసీ గ్రామాల సమస్యకు పరిష్కారం...

## "అన్నవరం వాగుపై" డైవర్షన్ బ్రిడ్జ్ పనులు ప్రారంభం




**వి.ఆర్.పురం, ఫిబ్రవరి 03 (సిటిజన్ టైమ్స్)**

ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో అన్నవరం వాగుపై డైవర్షన్ బ్రిడ్జ్ లేకపోవడంతో సుమారు 42 గ్రామాలకు పైగా ప్రజలు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి చొరవతో సుమారు ఒక కోటి రూపాయల వ్యయంతో డైవర్షన్ బ్రిడ్జ్ నిర్మాణ పనులకు మంగళవారం అధికారికంగా శ్రీకారం చుట్టారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వర్షాకాలంలో ముఖ్యంగా ఆదివాసీ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే డైవర్షన్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ డైవర్షన్ బ్రిడ్జ్ నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడి, ప్రజల దైనందిన జీవనానికి పెద్ద ఊరట కలగనుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, రంపచోడవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధు, వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకా సూర్యప్రకాశ్ రావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సవలం రాజేంద్రప్రసాద్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోలి సత్తిబాబు, నాయకులు మామిడి రాజు, పెదపెట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ ఇంటి దగ్గర తెదేపా కార్యకర్తలు నిరసన



**మైలవరం:( సిటిజన్ టైమ్స్) ఫిబ్రవరి 03**

గతంలో చంద్రబాబు నాయుడు ఇంటి మీదకు వందల మంది గుండాలను తీసుకుని వెళ్ళి అలజడి సృష్టించారు, మీవి పిల్ల చేష్టలు కావా? నారా లోకేష్ ని ఉద్దేశించి మీరు, నారా చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలందరూ గమనించారు. జైలులో ఉండి వచ్చినా మీ బుద్ధి మారలేదు, ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. బలహీనవర్గాల మీద దాడి అని మీరు చెప్పడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది, అమర్నాథ్ గౌడ్ నుంచి పెట్రోల్ పోసి చంపేస్తే కులం కూడు పెడుతుందా అని మాట్లాడలేదా? ఇష్టం వచ్చినట్టు మాట్లాడి బిసి కార్డు తీసుకుని వస్తే సహించేది లేదు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచిస్తున్నాను. అంకెం ఇందిరా ప్రియదర్శిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# లికార్మిక హక్కుల కోసం ఫిబ్రవరి 12న సమ్మె

## - సి.ఐ.టి.యు పిలుపు




**వి.ఆర్. పురం, ఫిబ్రవరి 03 (సిటిజన్ టైమ్స్ )**

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సి.ఐ.టి.యు నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వి.ఆర్. పురం మండలంలో ఎం.ఈ.ఓ కార్యాలయంలో విద్యాశాఖాధికారికి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా నాయకురాలు రాజేశ్వరి, మండల కన్వీనర్ గొర్రె రాజు మాట్లాడుతూ కనీస వేతనం ?26,000గా నిర్ణయించాలి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి, కాంట్రాక్ట్--అవుట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరమని తెలిపారు. మిడ్డే మీల్స్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, విద్యారంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ సమ్మె కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు నూతన, ముత్తమ్మ, సురేఖ జ్యోతి, సురేఖ, శైలు, ఆశా వర్కర్లు, మిడ్డే మీల్స్ వర్కర్లు పాల్గొన్నారు.

# నేడు అంతర్వేది లక్ష్మీనరసింహ ఆలయంలో చాగంటి ప్రవచనం

**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, ఫిబ్రవరి 3**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగే బ్రహ్మ చాగంటి కోటేశ్వరరావు వారి ప్రవచనము ఫిబ్రవరి 4 సాయంత్రం 06 గంటలకు జరుగునని, ముఖ్య అతిథిగా రాజోలు ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ పాల్గొనాటరని, సాయంత్రం భక్తులకు ఫ్రీ దర్శనం జరిగినని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మోకా నాగవర ప్రసాద్ తెలియజేశారు.






# కోటి రూపాయలుతో రక్షణ పరికరాలు ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

జిల్లాలో వివిధ పరిశ్రమలు గ్యాస్ లీకేజీ బ్లో అవుట్లు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు స్థానిక కలెక్టరేట్ నందు అత్యవసర విపత్తుల స్పందన బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా క్రైసెస్ (సంక్షోభం) నిర్వహణ పట్ల గ్రూప్ సభ్యులతో సమా వేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు అత్యవసర స్పందన బృందం స్పందించే విధంగా కోటి రూపాయల అంచనా వ్యయం తో బాధితుల రక్షణ పరికరాలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లావ్యా ప్తంగా ఉన్న పైప్ లైన్లు జియో కోఆర్డినేటర్ తో సహా సాఫ్ట్, కాపీ హార్డ్ కాపీలను శాశ్వ తంగా మూసివేసిన చమురు బావుల వివరాలను కలెక్టరేట్కు సమర్పించాలని చమురు సహజ వాయువుల నిక్షేపాలను వెలికి తీస్తున్న చమురు సంస్థలకు ప్రతి నిధులకు సూచించారు. దీని ప్రకారం గ్యాస్ లీకు బ్లో అవుట్ ప్రాంతాల ను గుర్తించేందుకు సులభతరం అవుతుందన్నారు. సేఫ్టీ కనుగుణం గా ఇంటిగ్రే టెడ్ పైప్ లైన్ నిర్మాణాలు ఉండాలన్నారు. రసాయన హానికర పదార్థాలను వెదజల్లే ఫ్యాక్టరీలలో తరచుగా తనిఖీలు నిర్వహించి రక్షణ పరంగా జాగ్రత్తలు మెలుకువలు పాటించేలా యాజమాన్యాలను అప్రమత్తం చేయాల న్నారు. సెన్సా ర్ పరికరాలను అమర్చి రక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఫ్యాక్ట రీల చుట్టుపక్కల ప్రాంత ప్రజలలో విపత్తుల పట్ల అవగాహనను పెంపొందిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించాలన్నారు. విపత్తులను పూర్తిగా అడ్డు కోవడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికలు, ప్రజల్లో అవ గాహన,ప్రభుత్వం మరియు ప్రజల మధ్య సమన్వ యం ఉంటే వాటి వల్ల కలిగే నష్టాన్ని చాలా వరకు తగ్గించ వచ్చునన్నారు. పరిశ్రమల్లో క్రైసిస్ విపత్తుల సందర్భం గా తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై జిల్లాస్థాయి సంక్షోభ గ్రూపు సమీక్షలో సమీక్షించారు . పరిశ్రమల్లో విపత్తు నివారణ ప్రాముఖ్యత పరిశ్రమల్లో జీవనాధారాలను కాపాడుకోవడానికి భద్రతా ప్రమాణాలు పాటించడం అత్యవసరమన్నారు. ఫ్యాక్టరీలలో గతం లో జరిగిన ప్రమాదాలు, పునరావృతం కాకుండా పరిశ్రమల్లో భద్రతా లోపాల ను సరిదిద్దుకోవాలన్నారు. ప్రమాద సంభవిత పరిశ్రమ లలో రెగ్యులర్ ఇన్స్పెక్షన్లు నిర్వహించి, భద్రతా పరికరాలు అందుబాటు లో ఉన్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు. కార్మికు లకు భద్రతా శిక్షణలు, అత్యవసర డ్రిల్స్ నిర్వహించాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్లు అప్డేట్ చేసుకోవాలన్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్లు సంయుక్తంగా మాక్ డ్రిల్లు చేపట్టాలన్నారు. ఈ చర్యలతో పరిశ్రమలు సురక్షి తంగా నడవాలనీ కార్మికుల ప్రాణాలు కాపాడాలన్నారు. కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలు పాటించ కుంటే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విపత్తు నిర్వహణ ప్రకృతి విపత్తులు సంభవిం చినపుడు సమర్థవంతంగా ఎదుర్కొని నష్టాలను తగ్గించాలన్నారు. పరిశ్రమలలో రెగ్యులర్ సేఫ్టీ ఆడిట్లు చేపట్టాలన్నారు. పరిశ్రమ లలో భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఫ్యాక్టరీస్ యాక్ట్, ప్రకారం రూపొందించిన చెక్లిస్ట్ ఆధారంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. రసాయన నిల్వ హ్యాండ్లింగ్ అత్యవసర పరికరాలు,ఎయిర్ ప్యూరిఫై యర్లు, వెంటిలేషన్ సిస్టమ్స్ కార్మికులకు రసాయన హ్యాండ్లింగ్, ఫస్ట్ ఎయిడ్, ఎవాక్యుయేషన్ శిక్షణ ఇవ్వబడిందా ,మాక్ డ్రిల్స్ 6 నెలకు ఒకసారి నిర్వహించబడ్డాయా? రిస్క్ అసెస్మెంట్ ప్లాన్ ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ,సాలిడ్ వేస్ట్ మేనే జ్మెంట్ పనిచేస్తున్నది లేనిది తనిఖీ చేయాలన్నారు. ప్రకృతి విపత్తులు గ్యాస్ లీక్ బ్లో-అవుట్ వంటి అత్యవసర పరిస్థితులు సంభవించి నప్పుడు ప్రజల ప్రాణాలు, ఆస్తి రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సంద ర్భంలో క్రైసిస్ డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ సమర్థవంతంగా అమలవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖలు, పరిశ్రమల విభాగం, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, మున్సిపల్ గ్రామీణ అభివృద్ధి శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలన్నారు. పరిశ్రమల్లో గ్యాస్ లీక్ లేదా బ్లో-అవుట్ ఘటనలు సంభవించినప్పుడు వెంటనే అలర్ట్ వ్యవస్థను అమలు చేసి, ప్రమాద పరిధిలో ఉన్న ప్రజల ను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు పరిశ్రమ యాజమాన్యం ముందస్తు భద్రతా చర్యలు, ఎమర్జెన్సీ ప్లాన్లు, మాక్ డ్రిల్స్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రకృతి విపత్తుల సమ యంలో త్వరిత స్పందన బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు సహాయక చర్యలు, వైద్య సేవలు,తాగునీరు, ఆహారం,తాత్కాలిక ఆశ్రయం వంటి సౌకర్యాలు నిరాటంకంగా అందించాలన్నారు. అన్ని శాఖలు తమ తమ బాధ్యతలను స్పష్టంగా అవగాహన చేసుకొని, జిల్లా విపత్తుల నిర్వహణ ప్రణాళిక ప్రకారం పనిచేయాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదన్నారు. ప్రజలు భయాం దోళనకు లోనుకాకుండా అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలన్నారు. సమిష్టి కృషితో ఏ విపత్తునైనా సమర్థంగా ఎదుర్కొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయిం ట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ కొత్త మాధవి,అదనపు ఎస్పీ ప్రసాద్ ఆర్డిఓ లు పి. శ్రీకర్ దేవరకొండ అఖిల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీ వి వి.ఎస్ నారాయణ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కే. రాంబాబు, పరిశ్రమలు చమురు సంస్థల ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## కాకినాడ కలెక్టర్ షన్మోహన్




**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 03**

విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పరిధిలో కాకినాడ జిల్లా నుంచి నూతనంగా చేపట్టాల్సిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పరిశ్రమ, మున్సిపల్ కార్పొరేషన్, పర్యాటక,ఆర్ అండ్ బి, పశుసంవర్ధక, మత్స్య, వైద్య ఆరోగ్యం, ఉద్యాన, జాతీయ రహదారులు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ వర్టికల్స్ ప్రాజెక్టులో భాగంగా విశాఖపట్నం, చుట్టుపక్కల ఉన్న 9 జిల్లాలతో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో పరిశ్రమ, మున్సిపల్ కార్పొరేషన్, పర్యాటక, ఆర్ అండ్ బి, హౌసింగ్ , పశు సంవర్ధక, మత్స్య, వైద్య ఆరోగ్యం తదితర శాఖల్లో ప్రస్తుతం చేపట్టిన, భవిష్యత్తులో చేపట్టబోయే నూతన ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం సీహెచ్.గణపతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణారెడ్డి; పశుసంవర్ధక శాఖ జెడీ డా.కె.కృష్ణమూర్తి, ఆర్ అండ్ బీ ఎస్ఈ జి.కాంతు, మత్స్య శాఖ ఏడి కె.కరుణాకర్, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, హౌసింగ్, ఉద్యాన ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలు, శివరాత్రి సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 4**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఈరోజు ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెయ్యేరు – గున్నేపల్లె గ్రామంలో వెలసిన శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.లి సత్తెమ్మ తల్లి జాతర: జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అమలాపురం డిఎస్పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ముమ్మిడివరం సి.ఐ మోహన్ కుమార్ మరియు ఎస్సై జ్వాలా సాగర్లకు ఎస్పీ సూచించారు. మురమళ్ల క్షేత్రం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐ.పోలవరం మండలం మురుమల్లు శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భైరవపాలెం కుండలేశ్వరం: భైరవపాలెం భైరవ స్వామి ఆలయం, కుండలేశ్వరం శివాలయం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఐ.పోలవరం ఎస్సై రవీంద్ర బాబు కాట్రేనికోన ఎస్సై అవినాష్లు అప్రమత్తంగా ఉండి బందోబస్తు పర్యవేక్షించాలని సూచించారు. జల రవాణా భద్రత (మగసాల తిప్ప): మగసాల తిప్ప వద్ద భక్తులు పడవలలో ప్రయాణించే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఖచ్చితంగా లైఫ్ జాకెట్లు ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. పండుగలు, జాతరల సమయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఎస్పీ రాహుల్ మీనా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం డిఎస్పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ సంబంధిత మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట కాలవ మరమ్మత్తులులో వివక్షత

## మండిపడ్డ రైతులు

**అల్లవరం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 4**

మండలంలో గోడిగ్రామం నుండి మొగల్లమూరు తూర్పులంక గ్రామాలు కలుపుకుని వెళ్లే పంట కాలువ పక్కన ఉన్న కొందరి చెట్లు తొలగించి కొందరివి తొలగించడం లేదని , వివక్షత చూపుతున్నారని రైతులు మండిపడ్డారు. తొలగించలేని చెట్లు తొలగించాలని, లేని పక్షం లో పంట కాలువ మరమ్మతు పనులు నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దాంతో పనులు ఆగిపోయినవి రాజకీయం అండ దండలు ఉన్న వారికి కొబ్బరి చెట్లు మినహాయించి పంట కాలువను మరమ్మతులు చేస్తున్నారు. రాజకీయ పలుకుబడి లేని కులాల వారికి కొబ్బరి చెట్లు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అందరికి సమానం న్యాయం చేయాలని రైతులకు కోరుతున్నారు.



# అవార్డు గ్రహీతలకు సన్మానం





**కపిలేశ్వరపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

విధి నిర్వహణ లో విశేష కృషి చేసినందుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారుల నుండి బెస్ట్ సర్వీస్ అవార్డ్స్ అందుకున్న అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. రామారావు, సీనియర్ అసిస్టెంట్ ఎ. ఎస్.వి.ప్రసాద్, ఎం.ఎల్. హెచ్.పి.ఎన్.దేవి, ఆరోగ్యకార్యకర్త వెన్నేటి వెంకటేశ్వర్ల కు ఉద్యోగులకు అవార్డులు పొందిన సందర్భంగా వైద్యాధికారి డాక్టర్.పి.డి. రత్న కుమారి ఆధ్వర్యంలో మంగళవారం కపిలేశ్వరపురం మండలం అంగర పి హెచ్ సి వద్ద ఎం.పి.హెచ్.ఈ ఓ.జె మల్లికార్జునుడు,సిబ్బంది ఆధ్వర్యంలో ఘనం గా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ మున్ముందు ఆసుపత్రి కి వచ్చే రోగులలు మరింత మేలైన సేవలు అందిస్తూ ప్రజలు, అధికారుల మన్ననలు పొందాలని తెలియజేసారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డ్స్ తమరికి రావడం కాదని, ఆసుపత్రి సిబ్బంది అందరికి కృషి అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ టి. మేరీమణి, హెల్త్ సూపర్వైజర్ ఎం నాని బాబు, స్టాఫ్ నర్స్ జె. బంగారు పాప, ఫార్మసిస్ట్ ప్రిస్కిల్లా, ఎం.ఎల్.హెచ్ పి.లు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లోనే ఉచిత కంటి పరీక్షలు




**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి3**


పట్టణంలోని హైస్కూల్లో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఉచిత కళ్ళ అద్దాల పంపిణీ చేశారు. హై స్కూల్లో ఉచిత కళ్ళు పరీక్షల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు, అమలాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయ బృందం, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుష్పోత్సవం....

**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, పిబ్రవరి 3**

అంబేద్కర్ కోనసీమ జిల్లా,సఖినేటిపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవాలలో ఆఖరి రోజున స్వామి వారి ఆలయంలో స్వామి అమ్మవార్లుకు శ్రీ పుష్పోత్సవం ప్రధానార్చకులు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో స్థానాచార్యులు రామ రంగాచార్యులు, పెద్దింటి శ్రీనివాసు లతో స్వామివారి శ్రీ పుష్ప ఉత్సవం చంగల్వ వెన్న విన్నపం తీర్థ గోష్టి ఉత్సవలకు పవళింపు సేవ కార్యక్రమంతో ఉత్సవాలకు స్వస్తి పలికారు. ఈ కార్యక్రమంలో పౌడర్, చైర్మన్ రాజా కలిదిండి రామగోపాల్ రాజా బహుదూర్, అసిస్టెంట్ కమిషనర్ మోకా నాగవర ప్రసాద్, పాలమూరు సత్రం నిర్వాహకులు, భక్తులు, వేదపండితులు వెంకట శాస్త్రి, జి రమేష్, రాజేష్, సీతారాం, రవి, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వికసిత్ భారత్ జి రాంజీ పథకం

## మార్చి 31 లోపు బిల్లులు ఆన్లైన్ చేయాలి -చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి బి. గోపిచంద

**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**




ఉపాధి హామీ అనుసంధానంతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రత్యేకతను పూర్తిచేసి ఆయా వసతులను ప్రజలకు అందుబాటులో తేవాలని ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ చీఫ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి బి. గోపీ చంద్ అధికారులకు సిబ్బందికి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు 385 గ్రామపంచా యతీలను నరేగా అనుసంధానంతో చేపట్టిన అభివృద్ధి మెటీరియల్ కాంపోనెంట్ పనుల పురోగతి పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 60 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తి చేసి బిల్లులు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీలో 20 అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తం గా ఉద్యాన ప్లాంటేషన్, గృహ నిర్మాణ పనులు మినహా 9200 పనులు మేర పెండింగ్లో ఉన్నాయని ,వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా పెండింగ్ అంశాలు సాంకేతిక సమ స్యలపై సమీక్షించారు. పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు. గ్రామాల్లో ఆస్తులను సృష్టించేలా వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని నరేగా మాదిరిగా అమలు చేయాలన్నారు .కేంద్ర ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో మహా త్మగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్(గ్రామీణ్) వీబీ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు, లబ్ధిదారులకు వివరించేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరం నుండి నూతన పథకం అమల్లోకి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకాన్ని తెచ్చిందన్నారు. కొత్త మార్గదర్శకాల ద్వారా గతానికంటే 25 రోజులు ఎక్కువగా పేదలకు ఉపాధి కల్పించే అవకాశం లభించిందన్నారు. దీంతో పాటు. రైతులకు, వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా చూసేలా నిబంధ నలు విధించిందన్నారు. దీని వల్ల అటు కూలీలకు ఇటు రైతులకు మేలు జరిగేలా చూసిందన్నారు.ఇప్పుడు జీ-రామ్-జీ పథకాన్ని పక్కాగా ఇంప్లిమెంట్ చేయడం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల వసతులు కల్పించవచ్చునన, నరేగా పథకంతో పోలిస్తే జీ-రామ్-జీ స్కీంలో అదనంగా కొన్ని పనులు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాట్లను ఈ స్కీం పరిధి లోకి తెచ్చారన్నారు.ఇలాంటి వాటి వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతాయన్నారు. వికసిట్ భారత్ 10 సూత్రాల ఆధారంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేస్తు న్నాయన్నారు. ఇప్పుడు నిర్దేశించుకున్న 10 సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీం ఉపయోగపడుతుందన్నారు.ఆయా సూత్రాల అమలుకు జీ-రామ్-జీ స్కీంలోని అంశాలు ఏ మేరకు ఉపకరిస్తాయో విశ్లేషించుకుని ఇకపై ప్రణాళికలు రచించాలన్నా రు. ఈ స్కీంలో గ్రామాల్లో గోకులాలు నిర్మాణం, ప్లాంటేషన్ చేసుకోవచ్చునన్నారు పశు గ్రాసం పండించుకుని ఉపాధి కల్పించవచ్చునన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్- అమరజీవి జలధార వంటి పథకాలను ఈ స్కీంకు అనుసంధానం చేయవచ్చునన్నారు. పాఠశాలలు,ఆస్పత్రులు, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు కమ్యూనిటీ సెంటర్లు వంటి వాటిని నిర్మించుకోవడం లేదా రిపేర్లు చేసుకోవడం వంటి వాటి ద్వారా ఆస్తుల ను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. ప్రణాళికబద్ధంగా వెళ్లడం ద్వారా జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులను ఈ స్కీం ద్వారా సమకూర్చుకునే అవకాశాలు మెండు గా ఉన్నాయన్నారు. అదే సమయంలో గ్రామ వికాసం సాధ్యమవుతుందన్నారు. గ్రామ సభల్లో ఏయే పనులు చేపట్టాలనే అంశంపై ఆమోదం తీసు కోవడం.అలాగే ఏయే రోజుల్లో పనులు చేపట్టా లనే విషయం మీద గ్రామ సభల్లో చర్చించి గ్రామస్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని నోటిఫై చేయాలన్నారు.జీ రామ్ జీ స్కీం కింద ఎలాంటి విషయాన్ని ఆన్ లైన్లో పొందుపరచాలన్నారు. ప్రణాళిక బద్ధంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర - - 2047 లక్ష్యాలు నెరవేరతాయని. జీ రామ్ జీ పథకం ద్వారా మౌలిక వసతులు నీటి సంరక్షణ భద్రత, గ్రామాల్లో మౌలిక వసతులు, జీవనోపాధికి ఆసరాగా నిలవడం, వివిధ నిర్మాణాలు చేపట్టవచ్చునన్నారు గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పించే నిమిత్తం కొత్తగా తెచ్చిన జీ రామ్ జీ పథకం లో అవినీతికి తావు లేకుండా పటిష్టమైన వ్యవస్థను తీర్చిదిద్దారన్నారు. జియో రిఫరెన్స్ తో పాటు బయోమెట్రిక్ జియో స్పేషియల్ టెక్నాలజీ ద్వా రా పథకాన్ని పర్యవేక్షించే అవకాశం ఉందన్నారు.ఈ పథకం ద్వారా ఉపాధితో పాటు. ఆస్తుల కల్పనకు పీఎం గతి శక్తితో అనుసంధానం ద్వారా అందరికి అభివృద్ధి ఫలాలు నరేగా పథకంలో కవర్ కాని కొన్ని అంశాలను జీ రామ్ జీ పథకంలో చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడిఎస్ మధు సూదన్ పంచాయతి రాజ్ ఎస్సీ పి. రామకృష్ణా రెడ్డి, ఏపీడీలు ఎంపీడీవోలు పంచాయతీరాజ్ డి ఈ లు, ఏఈలు ,ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టం వస్తే అండగా ఉంటా....ఎమ్మెల్సీ తోట

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత రౌండ్ టేబుల్ సమావేశం....

**మండపేట సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**



కష్టం వేస్తే వారికి అండగా ఉంటానని రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ మండపేట వైసీపీ ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండపేట పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్లో మంగళ వారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అబ్జర్వర్లుగా కానుమూరి సునీల్, వై. నాగార్జున యాదవ్, అసెంబ్లీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలే బలమని పేర్కొన్నారు. వచ్చేది వైఎస్సార్ ప్రభుత్వమని జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని పేర్కొన్నారు.పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో విజయపథంపై నడవడానికి తీసుకోవాల్సిన విధానాలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. సలహాలు, సూచనలు సేకరించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు కమిటీల నియామకాలపై ప్రత్యేక చర్చ జరిగింది.తోట త్రిమూర్తులు నియోజకవర్గంలో ఉండటం పార్టీకి, నియోజకవర్గానికి ఎంతగానో దోహదపడుతుందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. పార్టీలో పదవులు పొందిన వారందరూ పూర్తి స్థాయిలో పార్టీ విజయానికి కృషి చేయాలని వక్తలు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు తదితరులతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల ప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, వార్డు, గ్రామ పార్టీ ఇన్చార్జులు, వైస్ చైర్మన్, సర్పంచులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో ఇప్పటికి రూ.12.94 కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిది

## తాజాగా 51 మందికి రూ.35.57లక్షలు మంజూరు.



**మైలవరం:( సిటిజన్ టైమ్స్): ఫిబ్రవరి:03:**


మైలవరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికి రూ.12,94,28,640లు కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో తాజాగా 51 మందికి రూ.35,57,810లు ఆర్థికసాయం తాజాగా మంజూరైంది. మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సహాయం నిజమైన భరోసాగా నిలుస్తుందని అన్నారు. పేదల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని, అర్హులైన ఒక్కరికీ కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వ సహాయం తప్పకుండా అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెడ్డిగూడెం మండలంలోని 9 మందికి రూ.2.77 లక్షలు మైలవరం మండలంలోని 10 మందికి రూ.3.27 లక్షలు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ.4.07 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 7గురికి రూ.3.10 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని ముగ్గురికి రూ.72వేలు, మొత్తం 38 మందికి రూ.13.96 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇవికాక మరో 13 మందికి రూ.21.61 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఆరోగ్య భరోసా- ఉచిత మెగా వైద్య శిబిరం

## పి.గన్నవరం నియోజకవర్గ ప్రజలకు శుభవార్త

## పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**పి. గన్నవరం సిటిజన్ టైమ్స్ జనవరి ఫిబ్రవరి 3**




అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ జన్మభూమి లంకల గన్నవరం వేదికగా,కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రత్యేక చొరవతో ఈ బృహత్తర వైద్య యజ్ఞం ప్రారంభమవుతోందని పేర్కొన్నారు .ఫిబ్రవరి 4 (బుధవారం), ఉదయం 11 గంటల నుండి లంకల గన్నవరంలో మొదలై, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వైద్య సేవలను విస్తరించడం, వైద్య సేవలు, కిమ్స్ హాస్పిటల్ (అమలాపురం) నిపుణులచే ఉచిత పరీక్షలు మరియు మందుల పంపిణీ,సీతమ్మ ఆకలి తీర్చిన ఈ గడ్డపై,ప్రజల ఆరోగ్యం కాపాడటమే మా సంకల్పం. లంకల గన్నవరంతో మొదలుపెట్టి, ప్రతి గడపకూ ఆరోగ్య భరోసాను చేరవేస్తాం. మీ ఆరోగ్యం - మా బాధ్యత అని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొంటూ ఈ సందేశాన్ని చదవడానికి కొంత సమయం కేటాయించినందుకు, మీ సమయం నిజంగా ప్రశంసనీయం అని ధన్యవాదాలు తెలియజేశారు.

# రాకపోకలకు ఇబ్బంది కలిగించొద్దు

## కమిషనర్ రవి వర్మ



**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 4**

నగర పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని వాహనదారులకు ఇబ్బంది కలకుండా తోపుడుబండ్లు, చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను కొనసాగించుకోవాలని కమిషనర్ పి.రవివర్మ సూచించారు. మంగళవారం బల్ల గేట్ సెంటర్ నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు ఉన్న తోపుడు బళ్ళు,చిరు వ్యాపారులతో ఆయన మాట్లాడి పలు సూచనలుచేశారు.. తోపుడుబళ్ల పై వ్యాపారాలు చేసుకునేవారు ఇంటర్నల్ రోడ్డును ఉపయోగించుకోవాలని, ప్రధాన రహదారిపై ఎటువంటి వ్యాపార కార్యకలాపాలను అనుమతించమన్నారు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట టిపిఓ రాజేష్ బాబు, ప్లానింగ్ కార్యదర్శులు పోలీసులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా మహా కుంభాభిషేకం





**మార్కాపురం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

స్థానిక నెహ్రూ బజార్ లోని చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహా కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం,గోపుర కలశంలకు మహా కుంభాభిషేకం చేశారు. మహాపూర్ణహుతి, శివ పార్వతులు కళ్యాణం మైలటూరి రవి, రంగా నందా శర్మ బృదశీచే శాస్త్రోత్తముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్న ప్రసాదం వినియోగం చేసారు. ఈ కార్యక్రమం మందిరం కార్యదర్శి గోపాలుని హరి హర రావు, కార్యక్రమం నిర్వాహకురాలు వై. ధనలక్ష్మి,మందిరం మేనేజర్ సతీష్ నాయుడు

ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి పద్మావతి , బీజేపీ నియోజక వర్గ నాయకులు పీవీ కృష్ణా రావు, జిల్లా బీజేపీ నాయకులు శిరసనగంళ్ల శ్రీనివాస్, కాలం రాజు రామకృష్ణ, శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి కమిటీ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు, సాయంత్రం శివ పార్వతులు స్వామి విగ్రహాలు ను మేళా తాళల తో శివ నామ స్మరణ తో వైభవంగా పట్టణ మాడ వీధులలో నాగరోత్సవం జరిగింది. మందిరం అధ్యక్షులు పేరం సత్య నారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగ గోపి, జాయింట్ సెక్రటరీ చల్లా పవన్ కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు గోపి శెట్టి కొండయ్య, సాయిబాబా, విజయ్, మోహన్, రమణ రెడ్డి, రావిపాటి రామారావు, రంగా ప్రసాద్, యూత్ సభ్యులు,మహిళా సంఘ సభ్యులు, పాలుగున్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

**మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి**



**పొదిలి, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం నాడు మండలంలోని కొండయ్య పాలెం, మూగచింతల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా పంటల ను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డితో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అరివేముల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

**ఎంఈఓ జె ప్రసాదరావు**





**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

మండల పరిధిలోని అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-1 జె. ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలలో నిర్వహణ విధానం, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. మొదట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ జె. ప్రసాదరావు పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వివరాలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికను పరిశీలించి విద్యార్థుల విద్యా పురోగతిపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో క్రమబద్ధమైన ప్రణాళికతో బోధన కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన విధానం, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, విద్యార్థుల అభ్యాసం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలి

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలి.**

**కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్యకు వినతిపత్రం అందజేసిన భవన నిర్మాణ కార్మికులు.**

**కొమరోలు, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, భవన నిర్మాణ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కొమరోలు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఓ శ్రీను, సిఐటియు మండల కన్వీనర్ సింగరయ్య డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేసి లేబర్ కోడ్ రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్దించాలని, రాష్ట్రంలో బిల్డింగ్ సంక్షేమ బోర్డులను పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఇతర నిర్మాణ కార్మికులందరూ పనులు నిలిపివేసి సమ్మెలో పాల్గొనవలసిందిగా భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు ఇచ్చిన పిలుపుమేరకు కొమరోలు మండలంలోని భవన నిర్మాణ కార్మికులు ఇతర కార్మికులు సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఆ మేరకు మంగళవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య కు వినతి పత్రం సమ్మె నోటీసులు ఇచ్చినట్లుగా వారు తెలిపారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత ఏడాది నవంబర్ 21న గెజిట్ విడుదల చేయడంతో భవన్నా ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేయబడుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా పథకాల అమలుకు అవసరమైన నిధుల కోసం సెస్ చట్టం చేశారని వారు పేర్కొన్నారు .10 లక్షలు విలువ చేసే ప్రతి నిర్మాణం మీద



సెస్ వసూలు చేయాలని నిర్ణయించారని, లేబర్ కోడ్ల అమలుతో సెస్ వసూలు కు చరమగీతం పలికారని, ఫలితంగా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందే ఏ ఒక్క పథకం కూడా అమలు అయ్యే అవకాశం లేదని అన్నారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్న హామీ ప్రభుత్వం ఏర్పడి 2సంవత్సరాలు కావస్తున్న నెరవేరలేదని వారు నిరసన వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక లభించక కార్మికులకు ఉపాధి కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈశ్వరయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కందులు కొనుగోలు -ఏవో షేక్. మహమ్మద్





**కంభం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కందులు కొనుగోలు. చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్ ఏడి బాలాజీ నాయక్ రైతులకు సూచించడం జరిగింది. కంభం మండలంలోని పెద్ద నల్ల కాలువ నర్సిరెడ్డిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ కంది పంట ప్రభుత్వ మద్దతు ధరకు 8000 రూపాయలు క్వింటాలుకు నిర్ణయించడం జరిగిందని, రైతులు అమ్ముకోదల్చిన వారు రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అలాగే శనగ పంట కోతలు ప్రారంభమైనవి కావున మార్కెట్ ధర ప్రభుత్వ ధర కంటే తక్కువగా ఉన్నచో రైతు సోదరులు తమ పేర్లను రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకున్నట్లయితే, కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు . మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు సోదరులు పంట నమోదున మొబైల్ ద్వారా సొంతంగా చేసుకోవచ్చని ఎలా నమోదు చేసుకోవాలో తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# మహిళా వైద్యుల సేవలు త్యాగపూరితం

**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**



వైద్యులు అంటేనే ప్రాణదాతలుగా పిలుచుకోవడం సహజమేనని, మహిళల ఆరోగ్య సమస్యలను పరీక్షించి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్న మహిళ వైద్యుల సేవలు త్యాగపూరితమని ముస్లీమ్ యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ అన్నారు. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చైతన్య, లిమ్రా చిన్న పిల్లల వైద్య శాలలో డాక్టర్ షేక్ గని షరీఫ్ కుమార్తెలు డాక్టర్ పర్వీన్ సుల్తానా,యాస్మిన్ సుల్తానాలకు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు,ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అనేక ఆరోగ్య సమస్యలతో సతమతంఅవుతున్న సమయంలో, మహిళ వైద్యులు తల్లిలా, సోదరిలా తగు సూచనలు ఇచ్చి వైద్య సలహాలివ్వడం అభినందనీయమని అన్నారు. మహిళలు ప్రసూతి సమయంలో వారికీ ధైర్యం నింపి అమ్మ తనాన్ని అందించే మహిళ వైద్యుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ సత్తార్,సయ్యద్ ముక్తియర్,షేక్ బాషా,షేక్ చోటు తదితరులు పాల్గొన్నారు.

## యస్ ఐ ఒ ఉత్తమ పనితీరుకు ఎమర్జింగ్ యూనిట్గా ఎంపిక



**యర్రగొండపాలెం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

ఏలూరు కేంద్రంగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆంధ్రప్రదేశ్ జోన్ ఆధ్వర్యంలో 2026 జనవరి 10, 11 తేదీలలో రాష్ట్ర స్థాయి నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఓ చేపట్టిన విద్యా, సామాజిక, విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. 2025 సంవత్సరంలో అన్ని విభాగాల్లో చురుకుగా పని చేస్తూ సంస్థాగత అభివృద్ధికి విశేషంగా తోడ్పడిన యూనిట్ల పనితీరును రాష్ట్ర నాయకత్వం సమీక్షించింది. విద్యార్థులలో విద్యాపరమైన అవగాహన పెంపొందించడం, విద్యార్థి హక్కులపై చర్చలు, సామాజిక సేవా కార్యక్రమాలు, నాయకత్వ శిక్షణ శిబిరాలు, సభ్యత్వ విస్తరణ వంటి అంశాల్లో విశేష ప్రగతి సాధించిన యర్రగొండపాలెం యూనిట్ను ప్రత్యేకంగా గుర్తించింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం యూనిట్కు ఎస్ఐఓ ఎమర్జింగ్ యూనిట్ పెర్ఫార్మెన్స్ అవార్డును ప్రకటించింది. రాష్ట్ర బాధ్యులు ఆమిర్ ఫాహెద్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ హఫీజ్ చేతుల మీదుగా యూనిట్ ప్రతినిధులకు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, విద్యార్థుల్లో నైతిక విలువలు, విద్యాపరమైన చైతన్యం, సామాజిక బాధ్యత పెంపొందించడమే ఎస్ఐఓ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. యర్రగొండపాలెం యూనిట్కు లభించిన ఈ గౌరవం రాష్ట్రవ్యాప్తంగా ఇతర యూనిట్లకు ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## కుంచేపల్లిలో పాస్ పుస్తకాల పంపిణీ




**పొదిలి, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

మండలంలోని కుంచేపల్లి గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎటువంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాల ను అందజేయడం జరిగిందన్నారు. పాస్ పుస్తకాలు అందుకున్న లబ్ధిదారులు వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుంచేపల్లి గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సిహెచ్ లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు అధికారమిచ్చింది ప్రజా సేవ చేయడం కోసం

**గంగసాని హుస్సేన్ రెడ్డి**

**వైయస్సార్సీ పామూరు మండల అధ్యక్షుడు.**



**పామూరు, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3**

రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది ప్రజాసేవ చేయడం కోసం. వైఎస్ఆర్సిపి మాజీ మంత్రులు, ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టలు చేయమని కాదని వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఈ దుర్మార్గపు చర్యలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన విమర్శించారు. చంద్రబాబు సర్కార్ తన తీరును మార్చుకోకపోతే ప్రజా కోర్టులో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. మంచి పాలన అందించి తమకు మేలు చేస్తారన్న కారణంతో రాష్ట్ర ప్రజలు కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టారని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి సర్కార్ వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా వారిఇళ్లపై దాడులు చేయడం ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ అక్రమ అరెస్ట్ లు చేయడం మాని ప్రజలు ఎలా మేలు చేయాలో ఆలోచించాలని గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు.

# లక్ష్మీ చెన్న కేశవ దేవస్థానం చైర్మన్‌గా యక్కలి



మార్కాపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

పశ్చిమ ప్రాంతంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ చెన్న కేశవ దేవస్థానం పాలక మండలి చైర్మన్ గా రెండవ సారి యక్కలి కాశీ విశ్వనాధం నియమితులయ్యారు. ఆయన చైర్మన్‌గా నియమిస్తూ దేవాదాయాల శాఖ నుండి మంగళవారం ఉత్తర్వులు జారి అయ్యాయి. ఆయన నియామకం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. చైర్మన్ గా అవకాశం కల్పించడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి,కూటమి నాయకులకు యక్కలి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కి శాయుశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## కల్యాణం మండపానికి 23 లక్షల విరాళం ప్రకటించిన యక్కలి నారాయణ



మార్కాపురం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

స్థానిక నెహ్రూ బజార్ లోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరంలో నిర్మాణంలో ఉన్నా కల్యాణ మండపానికి పట్టణానికి చెందిన యక్కలి నారాయణ, రంగలక్ష్మి దంపతులు 23 లక్షలు భారీ విరాళాన్ని ప్రకటించారు. త్వరలోనే విరాళాన్ని ఆలయ సభ్యులకు అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.వారు గతం లో కూడ 6 కేజీ ల వెండి తో సాయినాధుని కి వెండి గొడుగు చేయించి అందజేశారు. 23 లక్షల విరాళాన్ని ప్రకటించడంతో వారికి మందిరం సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మందిరం కమిటీ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కార్యదర్శి గోపాలుని హరి హర రావు, కోశాధికారి పి వీ ఎల్ ఎన్ వి నాగరాజు, కమిటీ సభ్యులు నాగ గోపి, చల్లా పవన్, మోహన్ ఖరీం గోపి శెట్టి కొండయ్య, రంగా ప్రసాద్, సాయిబాబా, విజయ్, రమణ రెడ్డి, కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించినారు.

## శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకున్న డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యస్వంత్



తర్లుపాడు, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

తర్లుపాడు గ్రామం లో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలులో భాగంగా స్వామి వారిని కనిగిరి డిఎస్పీ పి. సాయి ఈశ్వర్ యస్వంత్ దర్శించుకున్నారు. స్వామివారికి ఆయన పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఎస్.ఐ బ్రాహ్మనాయుడు, ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు, గ్రామ పెద్దలు సురెడ్డి సుబ్బారెడ్డి, కొలగట్ల భాస్కర్ రెడ్డి,పోలేపల్లి జనార్దన్, చినమనగొండ సుబ్రహ్మణ్యం, గోసు వెంకటేశ్వర్లు, భవనం రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతో ఉపయోగం

### మద్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి స్పష్టం



పొదిలి, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని మద్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల ఒంగోలులో జరిగిన నేషనల్ కరాటే, కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పొదిలికి చెందిన కటారి రాజు కరాటే సెంటర్ విద్యార్థులు పలు పథకాలను సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు పొదిలిలో జరిగిన అభినందన సభకు మద్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ దేహదారుడ్డానికి, మానసిక ఉల్లాసానికి కరాటే లాంటి మాటలు విద్యలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పొదిలికి చెందిన విద్యార్థులు పలు పథకాలు సాధించడం ఎంతో హర్షనీయమన్నారు. అలాగే మాస్టర్ కటారి చినరాజును, పథకాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు దాదా పీర్ మృతి

### తల్లి మరణించిన ఐదవరోజే కుమారుడు దాదా పీర్ మృతి -రెండు కుటుంబాలలో అలుముకున్న విషాదఛాయలు.

### దాదా పీర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కన్నీటి పర్యంతమైన తోటి ఆటో డ్రైవర్లు, చిన్ననాటి స్నేహితులు.

కొమరోలు, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

కొమరోలు మండలం గోపానిపల్లె లో నివాసం ఉంటున్న గిద్దలూరు పట్టణానికి చెందిన షేక్ దాదా పీర్ (47 )మంగళవారం ఉదయం విధి నిర్వహణలో గుండెపోటుతో మృతి చెందాడు. గిద్దలూరు పట్టణానికి చెందిన షేక్ దాదా పీర్ ఆటో నడుపుకుంటూ గత 25 సంవత్సరాలుగా తాను వివాహం చేసుకున్న కొమరోలు మండలం గోపాని పల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాడు .కాగా మంగళవారం ఉదయం 5 గంటల సమయంలో చింతల పల్లెకు బాడుగకు వెళ్లి వచ్చిన దాదాపీర్ కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల ఆటో స్టాండ్ వద్ద ఆటో నిలుపుకొని ఆటోను శుభ్రం చేస్తుండగా, ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఆటో వద్దనే కుప్పకూలిపోయాడు . అతని పరిస్థితి గమనించిన తోటి ఆటోవాలాలు వెంటనే దాదా పీర్ కు ప్రథమ చికిత్స చేసి హుటాహుటిన కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. దాదా పీర్ ను పరీక్షించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది దాదా పీర్ మృతి చెందినట్లుగా ప్రకటించారు. సమాచారం అందుకున్న భార్య బిడ్డలు, బంధువులు, గోపానిపల్లి గ్రామానికి చెందిన వందలాదిమంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని దాదా పీర్ మృతి పట్ల తీవ్ర ఆవేదన ,విచారం వ్యక్తం చేశారు. ఇక భార్య బిడ్డలు, బంధువుల రోదనలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిండిపోయింది. దాదా పీర్ మృతితో గోపానిపల్లె ,గిద్దలూరు లోని రెండు కుటుంబాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆటో వాలా దాదా పీర్ సున్నిత మనస్కుడు, మంచి వ్యక్తి అని, గ్రామంలోని అందరితోపాటు, ప్రయాణికులతో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా వ్యవహరించే వాడని అంటూ చిన్న వయసులోనే దాదా పీర్ మృతి చెందడం చాలా బాధాకరమని గోపాని పల్లి గ్రామానికి చెందిన వర్గాల ప్రజలు ఆవేదనతో పేర్కొంటూ విచారం వ్యక్తం చేశారు. గిద్దలూరు పట్టణానికి చెందిన దాదా పేరు చిన్ననాటి స్నేహితులందరూ గోపాని పల్లి కి చేరుకుని దాదా పీర్ మృతదేహం పై పూలమాలువేసి నివాళు





లర్పించారు. ఒక మంచి స్నేహితున్ని కోల్పోయామని వారు విచారం వ్యక్తం చేశారు. తీవ్ర అనారోగ్యంతో తన వద్దనే ఉంటూ సేవలు పొందిన దాదా పీర్ తల్లి శుక్రవారం మృతి చెందింది . తల్లి మృతి చెందిన 5వ రోజే కుమారుడు దాదా పీర్ మృతి చెందడం పలువురిని కలిచి వేసింది.దాదా పీర్ కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు తో అంత్యక్రియలు నిర్వహించారు.

# లడ్డూ తయారీ అతిపెద్ద స్కామ్

### - 245 కోట్ల రూపాయలకుపైగా అవినీతి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ ఆరోపణ



ఒంగోలు, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ తయారీ అతిపెద్ద స్కామ్ అని అందులో 245 కోట్ల రూపాయలకుపైగా అవినీతి చోటు చేసుకొందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ ఆరోపించారు. మంగళవారం ఒంగోలులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా అనేక రసాయనాలు, పామాయిల్ వంటి వాటితో 20 కోట్ల లడ్లు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటాలు ఆడారన్నారు. నెయ్యే లేకుండా నెయ్యి ఎలా వాడారని ప్రశ్నించారు. నెయ్యి సరఫరాలో అనేక నిబంధనలు సడలించి అక్రమాలకు తెరలేపారన్నారు. రాజకీయాల్లో ఉండే వాళ్లు ఒక పద్దతిగా, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నారీ శక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారనడానికి ఒక నిదర్శనమే ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో వరుసగా 9వ సారి దేశఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడమే అని యామినీశర్మ అన్నారు. కాంగ్రెస్ పాలనలో చిన్న చిన్న అంశాలకే బడ్జెట్లో ప్రాధాన్యం ఉండేదని కాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఇప్పుడు ప్రవేశపెడుతున్న బడ్జెట్లు వికసిత్ భారత్ 2047 లక్షసాధనే ద్యేయంగా భవిష్యత్కు పునాదిగా ముందుకు సాగుతున్నాయని యామిని శర్మ అన్నారు. ఈ బడ్జెట్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూనే కనెక్టివిటి రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. స్వదేశీ ఆత్మనిర్భర్ భారత్లో భాగంగా దిగుమతులు తగ్గించడం జరిగిందన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచేలా పెద్ద నిర్మాణ రంగం దిశగా దేశం అడుగులేస్తుందన్నారు. మహిళా శక్తికి, యువశక్తికి ప్రధాని అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నరసింహారావు, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు

## కదిరి బాబురావు విద్యాసంస్థలను సందర్శించిన గొట్టిపాటి నాగేశ్వర రావు



సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

సియస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాల సెక్రటరీడ కరెస్పాండంట్ కదిరి పార్ధసారధి ని అయన కార్యాలయం లో మంగళవారం సూర్య స్టేట్ బ్యూరో గొట్టిపాటి నాగేశ్వర రావు , పి9 టీవీ న్యూస్ యండి కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల లో విద్యార్థుల సంఖ్య,అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు.

# అంతర్ జిల్లా విద్యుత్ తీగల దొంగల ముఠా అరెస్టు

### ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో వరుస చోరీలు.. ఐదుగురు సభ్యుల ముఠా రిమాండ్కు

### రూ. 4.40 లక్షల విలువైన 100 కిలోల రాగి వైర్లు స్వాధీనం

అద్దంకి, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని గ్రానైట్ ఫ్యాక్టరీలు, పొలాలు, విద్యా సంస్థలను లక్ష్యంగా చేసుకుని విద్యుత్ తీగల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను బల్లికురవ పోలీసులు మంగళవారం చాకచక్యంగా అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు 4 లక్షల 40 వేల రూపాయల విలువైన 100 కిలోల రాగి తీగను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**పోలీసుల ఆపరేషన్ ఇలా..**

బల్లికురవ ఎస్.ఐ నాగరాజు నేతృత్వంలో పోలీసులు మంగళవారం బల్లికురవ పాత బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి విచారణలో అంతర్ జిల్లా దొంగతనాల గుట్టు రట్టయింది. బాపట్ల జిల్లాకు చెందిన కొమరగిరి. ప్రసాద్ (21), కాశిమళ్ళ శ్యాంబాబు (22), ఈగ లక్ష్మినారాయణ (21), కల్లూరి ఏసోబు (20), రావినూతల. రాజశేఖర్ అలియాస్ విశాల్ (20) అనే యువకులు ఈ ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది.

ఈ ముఠా అరెస్టుతో మూడు జిల్లాల పరిధిలోని మొత్తం 6 కేసులు కొలిక్కి వచ్చాయి. బల్లికురవ పరిధిలో 3 కేసుల్లో 50 కిలోల రాగి తీగ, నరసరావుపేట పరిధిలో 1 కేసులో 30 కిలోల రాగి తీగ, అద్దంకి పరిధిలో 1 కేసులో 20 కిలోల రాగి తీగ, బాపట్ల రూరల్ పరిధిలో ఒక కేసులో రాగి తీగ రికవరీ చేశారు.

**జల్సాల కోసమే దొంగతనాలు..:** నిందితులంతా కూలి పనులు



చేసుకునేవారే అయినా, చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ మార్గాన్ని ఎంచుకున్నారు. గత రెండు నెలలుగా రాత్రి సమయాల్లో బైక్లపై తిరుగుతూ నిర్మానుష్యంగా ఉన్న గ్రానైట్ ఫ్యాక్టరీలు, పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లు, కాలేజీ భవనాలపై నిఘా ఉంచి విద్యుత్ తీగలను కత్తిరించి ఎత్తుకెళ్లేవారు.

**సిబ్బందికి ఎస్పీ అభినందనలు..** బీ కేసును అత్యంత వేగంగా ఛేదించిన దర్శి డీఎస్పీ బి. లక్ష్మినారాయణ, సంతమాగులూరు సీ.ఐ కె. వెంకటరావు, బల్లికురవ ఎస్.ఐ వై. నాగరాజు, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు తమ పొలాలు, ఫ్యాక్టరీల వద్ద అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

## సేవ చేయడం కోసమే ప్రజలు ఎన్నుకుంది

### వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



మార్కాపురం సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

రాష్ట్రంలోని టీడీపీ నాయకత్వంలోని కూటమికి ప్రజలు అధికారం ఇచ్చింది సేవ చేయడం కోసమేనని ప్రధాన ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టలు చేసి అధికార దుర్వినియోగం చేయమని కాదని వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఓ కారణం చూపి వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఈ దుర్మార్గపు చర్యలను రాష్ట్ర ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు. కూటమి సర్కార్ తన తీరును మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. మంచి పాలన అందించి తమకు మేలు చేస్తారన్న ఏకైక కారణంతో రాష్ట్ర ప్రజలు కూటమి పార్టీలకు అధికారాన్ని కట్టబెట్టారని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని సర్కార్ వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా వారిఇళ్లపై దాడులు చేయడం ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ అక్రమ అరెస్ట్ లు చేయడం మాని ప్రజలు ఎలా మేలు చేయాలో ఆలోచించాలని ఆయన సూచించారు. లేకపోతే కూటమి సర్కార్ కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని ఆయన స్పష్టంచేశారు.

## తిరుమల లడ్డు ప్రసాదంపై వెలసిన ఫ్లెక్సీలు

### వైసీపీ వ్యతిరేకంగా పట్టణంలో ఫ్లెక్సీలు




పామూరు, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

పరమ పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదం ను వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేసిందని మంగళవారం పట్టణంలోని కందుకూరు రోడ్, నెల్లూరు రోడ్లో వైసీపీ వ్యతిరేకంగా వెలసిన ఫ్లెక్సీలు. జంతువుల కొవ్వులతో లడ్లు తయారు చేశారని ఆ ఫ్లెక్సీల పొందుపరిచారు. అయితే జంతువుల కొవ్వులతో లడ్లు తయారు చేశారని సిట్ అధికారులు నిర్ధారించ్చారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. కాని ఆ విషయం సిట్ అధికారులు ఎక్కడ చెప్పలేదని వైసీపీ నాయకులు ఖండిస్తున్నారు. రాష్ట్రములో ప్రస్తుతం ఈ విషయంపై పెద్ద చర్చ నడవడమే కాకుండ పలువురు వైసీపీ నాయకులు జైలు పాలయ్యారు. మరి పట్టణంలో వెలసిన ఫ్లెక్సీ ల గురించి ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఈనెల 12 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలి



సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ ఫిబ్రవరి 3

కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12న చేయ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ తిరుపతి రెడ్డి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలియ జెస్తూ మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ దీప్తి, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ లకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులకు రక్షణ గా ఉన్న 29 కార్మిక చట్టాలను రబ్ చేసి తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ చట్టాలు కార్మికుల సంక్షేమానికి గొడ్డలి పెట్టు లాంటిది అన్నారు. పనిగంటలు తగ్గింపు, సమాన పనికి సమాన వేతనం, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, రక్షణ తదితర సమస్యలు పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ లు సమ్మెకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, అమీరున్, పొదిలి నరసింహులు, బి జె రత్నం పాల్గొన్నారు.



నైరా బెనర్జీ యొక్క అద్భుతమైన రెడ్ చీర త్రోబ్యాక్

# #బార్డర్ 2.. 'దురంధర్'ని టచ్ చేయడం అసాధ్యం



బాలీవుడ్ మీడియా ఒక్కోసారి ఊదరగొట్టేస్తుంటుంది. ముఖ్యంగా ఉత్తరాది బాక్సాఫీస్ వద్ద సౌత్ సినిమా డామినేషన్ ని హిందీ మీడియా తట్టుకోలేకపోతోంది. పర్యవసానంగా బాలీవుడ్ రైజింగ్ ని చూడాలని కసిగా వేచి చూస్తోంది. కరోనా క్రైసిస్ తర్వాత ఉత్తరాదిన దక్షిణాది సినిమా హవా కొనసాగడం... హిందీ పరిశ్రమ డిజాస్టర్లతో నీరసపడిపోవడంతో ఇంతకాలం వేచి చూసింది. షారూఖ్ పఠాన్- జవాన్ కొంతవరకూ ఊరట. స్త్రీ 2, చావా లాంటి సినిమాలు ఆదుకున్నాయి. ఇప్పుడు రణ్ వీర్ సింగ్ -దురంధర్- హిందీ పరిశ్రమ గౌరవాన్ని కాపాడింది. -దురంధర్- చిత్రం 50రోజుల్లో 800కోట్ల నెట్... వసూళ్లను సాధించడం నిజంగా ఒక రికార్డ్. అయితే దురంధర్ వసూళ్ల విషయంలో కొన్ని హిందీ మీడియాలు చాలా హైప్ క్రేయేట్ చేయడానికి ప్రయత్నించాయన్నది వాస్తవం. ఒరిజినల్ లెక్కలకు మీడియా చూపించిన లెక్కలకు కచ్చితంగా తేడా ఉంది. అయినా దురంధర్ క్లీన్ బ్లాక్ బస్టర్ గా రికార్డులకెక్కిందనడంలో సందేహం లేదు.అయితే ఇప్పుడు సన్నీడియోల్ లాంటి సీనియర్ హీరో నటించిన బార్డర్ 2 చిత్రం విషయంలోను బాలీవుడ్ మీడియా అత్యుత్సాహం చూస్తుంటే ఇది చాలా కామెడీగా అనిపిస్తోంది. బార్డర్ 2 చిత్రం 6 రోజుల్లో 213 కోట్ల నెట్ వసూలు చేసింది. అయితే బార్డర్ 2 దురంధర్ రికార్డులను కొట్టేస్తుంది! అంటూ ఒక సెక్షన్ మీడియా ప్రచారం చేస్తోంది. నిజానికి బార్డర్ 2 కి అంత సీన్ లేదని కొందరు క్రిటిక్స్ విశ్లేషించారు.బార్డర్ 2 చిత్రం 50 రోజులు ఆడినా 800కోట్లు తేవడం కష్టం.. ఇప్పటికి బాగా ఆడుతున్నా కానీ, దురంధర్ రన్ వేరే.. దురంధర్ చిత్రానికి సంక్రాంతి సెలవులు బాగా కలిసొచ్చాయి... సౌత్ లో కూడా బాగా ఆడింది.. ఆ పరిస్థితి సన్నీడియోల్ బార్డర్2 చిత్రానికి లేదు. దురంధర్ ఒరిజినల్ కథతో.. బయోపిక్ కేటగిరీలో వచ్చిన సినిమా కాబట్టి అన్ స్టాపబుల్ గా దూసుకెళ్లింది.. కానీ బార్డర్ 2 సీక్వెల్ సినిమా... ఇప్పటికే చూసేసిన ఎమోషన్స్ రొటీన్ వార్ డ్రామా కాబట్టి దీనికి అంత సీన్ లేదని విశ్లేషిస్తున్నారు.

నిజానికి బార్డర్ 2 చిత్రానికి పండగ సెలవులు ఏవీ కలిసి రాలేదు. కేవలం వీకెండ్స్ పై మాత్రమే ఆధారపడి ఫుల్ రన్ ని సాగించాల్సి ఉంటుంది. అందువల్ల దురంధర్ రేంజులో వసూలు చేయడం సాధ్యపడదు. అలాగే బార్డర్ 2 కి రెండో వారంలో అసలైన టెస్ట్ మొదలవుతుంది. ఇంకా నాలుగైదు వారాలు భారీగా వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ దేశభక్తి సినిమా దురంధర్ స్థాయికి వెళుతుందని ట్రేడ్ భావించడం లేదు. అయితే బార్డర్ 2 సన్నీడియోల్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ చిత్రంలో నటించిన వరుణ్ ధావన్, అహాన్ శెట్టి లాంటి యువహీరోలకు ఒక మంచి హిట్టు దక్కినట్టయిం ది. ఇకపై యంగ్ హీరో లు సోలో హిట్లతో నిరూపించాల్సి ఉంటుంది.



షామా సికిందర్ అద్భుతంగా కనిపిస్తున్నాడు!


## వరల్డ్ కప్‌లో టీమిండియా ఇప్పటికంటే అప్పుడే 10 శాతం బెటర్‌గా ఉంది: అనీల్ కుంబ్లే



2026 టీ20 వరల్డ్ కప్ కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే మిగిలింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం జట్టు అత్యంత పటిష్టంగా ఉండడంతో పాటు గత రెండేళ్లలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తుంది. సొంతగడ్డపై ఆడుతుండడంతో ఇండియాపై అంచనాలు పెరిగిపోయాయి. 2024లో టీ20 వరల్డ్ కప్ గెలుచుకున్న తర్వాత భారత జట్టు ఒక్క సిరీస్ కూడా ఓడిపోలేదు. ప్రత్యర్థి ఎవరైనా.. వేదిక ఏదైనా..వరుసగా సిరీస్ విజయాలు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలోని భారత జట్టు సొంతగడ్డపై టైటిల్ నిలబెట్టుకుంటుందని ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషాన్ విధ్వంసానికి మారు పేరులా మారారు. సూర్య తన టాప్ ఫామ్ అందుకోవడం టీమిండియాకు కొండంత బలం. మిడిల్ ఆర్డర్ లో దుమ్ములేపడానికి ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, రింకూ సింగ్ సిద్ధంగా ఉన్నారు. బౌలింగ్ లో కూడా డీసెంట్ గా కనిపిస్తుంది.

ాశ్రీంశీ =ఘుం : ఆ ఇద్దరు బౌలర్లను ఎదర్కోవడం కష్టంగా అనిపించేది వరల్డ్ బెస్ట్ టీ20 బౌలర్స్ జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ రూపంలో జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. అయితే టీమిండియా దిగ్గజ క్రికెటర్ అనీల్ కుంబ్లే మాత్రం 2024లో వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టు బెటర్ గా ఉందని సూచించాడు. కుంబ్లే మాట్లాడుతూ " అనుభవం గురించి మాట్లాడితే ఇండియా ఇద్దరు దిగ్గజాలు విరాట్, రోహిత్‌లను మిస్ అవుతున్నారు. బ్యాలన్స్ గురించి మాట్లాడితే ఇప్పటి జట్టు కూడా బాగుంది. ఎందుకంటే బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉన్నాయి. బ్యాటింగ్ డెప్త్ కూడా ఎక్కువగా ఉంది. అయితే ఇప్పటి జట్టు సవాలుతో కూడుకున్నది. పరిస్థితుల పరంగా 2024 చాలా భిన్నంగా ఉంది. నేను బహుశా 2024 జట్టును ఈ జట్టు కంటే 10 శాతం బెటర్ గా ఉందని భావిస్తున్నాను". అని కుంబ్లే చెప్పుకొచ్చాడు.

## కిషాన్‌కు నో ఛాన్స్.. వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ 11 ప్రకటించిన చాహల్






ఐసీసీ 2026 టీ20 వరల్డ్ కప్ కు నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రస్తుతం అన్ని జట్లు వార్మప్ మ్యాచ్ లతో బిజీగా ఉన్నాయి. 2026 ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగబోయే తొలి మ్యాచ్ తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. నెల రోజుల పాటు జరగనున్న ఈ టోర్నీ మార్చి 8న ముగుస్తుంది. షెడ్యూల్ ప్రకారం తొలి రోజే ఇండియా మ్యాచ్ ఆడనుంది. శనివారం (ఫిబ్రవరి 7) సాయంత్రం 7 గంటలకు యూఎస్ఏ తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 పై ఆసక్తి నెలకొంది. న్యూజిలాండ్ సిరీస్ తర్వాత ఎలాంటి జట్టుతో బరిలోకి దిగాలో టీమిండియా లెగ్ స్పిన్నర్ చాహల్ తన ప్లేయింగ్ 11 చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయాలని చాహల్ సూచించాడు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ కు తన జట్టులో స్థానం ఇవ్వలేదు. కిషాన్ ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ అసాధారణంగా రాణించాడు. ఒక సెంచరీతో పాటు ఒక హాఫ్ సెంచరీ చేసి 200 పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి సత్తా చాటాడు. అయినా చాహల్ కిషాన్ ను పక్కన పెట్టడం ఆశ్చర్యానికి గురి చేసింది. గాయం నుంచి కోలుకున్న తిలక్ వర్మ మూడో స్థానంలో ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను ఎంచుకున్నాడు.ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య.. శివమ్ దూబే ఆరో స్థానంలో.. రింకూ సింగ్ ఏడో స్థానంలో.. అక్షర్ పటేల్ ను 8 వ స్థానాలకు ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ లకు తన ప్లేయింగ్ 11 లో చోటు కల్పించాడు. ఏకైక స్పిన్నర్ గా వరుణ్ చక్రవర్తిని తన తుది జట్టులో ఛాన్స్ ఇచ్చాడు. కుల్దీప్ యాదవ్ లాంటి నాణ్యమైన స్పిన్నర్ ఉన్నప్పటికీ చాహల్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ కు అవకాశం ఇచ్చాడు. ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రానాకు తన ప్లేయింగ్ 11నుంచి పక్కన పెట్టాడు. ఓవరాల్ గా చాహల్ ప్రకటించిన ప్లేయింగ్ 11 నుంచి ఇషాన్ కిషాన్, హర్షిత్ రానా, ఇషాన్ కిషాన్ ను బెంచ్ కు పరిమితం చేశాడు.

**వరల్డ్ కప్ తొలి మ్యాచ్ కు చాహల్ టీమిండియా ప్లేయింగ్:**
అభిషేక్ శర్మ, సంజు సామ్సన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, శివం దుబే, రింకు సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

## వరల్డ్ కప్ నుంచి ఔట్.. కమ్మిన్స్ ఐపీఎల్ ఆడతాడా..? సన్ రైజర్స్ కెప్టెన్ సమాధానమిదే



ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ పాట్ కమ్మిన్స్ త్వరలో జరగబోయే 2026 టీ20 వరల్డ్ కప్ కు దూరమయ్యాడు. వెన్ను గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి కమ్మిన్స్ వైదొలిగినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. అతడి స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్ ముందు జరిగిన యాషెస్ సిరీస్ లోనూ కమ్మిన్స్ కేవలం ఒక టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడగలిగాడు. 2025 జూన్ నెలలో వెస్టిండీస్ తో టెస్ట్ సిరీస్ లో గాయపడిన కమ్మిన్స్.. నాలుగు నెలలు క్రికెట్ కు దూరమయ్యాడు. ఓవరాల్ గా కమ్మిన్స్ చివరి 7 నెలల్లో ఒక్క యాషెస్ టెస్ట్ మాత్రమే ఆడాడు. ప్రస్తుతం వరల్డ్ కప్ నుంచి దూరమైన కమ్మిన్స్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు కమ్మిన్స్ గాయం సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ ను టెన్షన్ కు గురి చేస్తుంది. టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత మరో రెండు వారాల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ లోపు వెన్ను గాయం నుంచి కోలుకొని కమ్మిన్స్ ఐపీఎల్ ఆడతాడా అంటే చెప్పలేని పరిస్థితి. వరల్డ్ కప్ కు దూరమైన కమ్మిన్స్.. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూ లో తాను ఐపీఎల్ లో పాల్గొంటాడో లేదో ఒక క్లారిటీ ఇచ్చాడు. మార్చి 26న ప్రారంభమయ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌కు తాను ఫిట్‌గా ఉంటానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

కమ్మిన్స్ మాట్లాడుతూ.. " నేను ఐపీఎల్ ఆడేది లేనిదీ నా వెన్ను గాయంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని వారాల్లో నాకు మళ్ళీ స్కాన్ జరుగుతుంది. స్కానింగ్ లో నాకు ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాను. టీ20 వరల్డ్ కప్ లో ఆడలేకపోవడం నిజంగా నా దురదృష్టకరం. నాకు చాలా చిన్న దెబ్బ తగిలింది. కొన్ని వారాల పటు రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. అడిలైడ్ టెస్ట్ మ్యాచ్ తర్వాత నేను గాయం నుంచి కోలుకోవడానికి నాలుగు నుండి ఎనిమిది వారాల మధ్య సమయం పడుతుందని భావించాను. కానీ ఫాలో-అప్ స్కాన్ చేయించుకున్న తర్వాత నాకు మరో రెండు వారాలు అవసరమైంది". అని కమ్మిన్స్ అన్నాడు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776